సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869


# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU


We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 150, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 బుధవారం (Wed), 15-11-2023
9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## సీఎం వైఎస్ జగన్ పల్నాడు జిల్లా మాచర్ల పర్యటన

- వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన చేయనున్న సీఎం

**రాజధాని వార్తలు, అమరావతి:** ఉదయం 9.45 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి మాచర్ల చేరుకుంటారు, అక్కడ చెన్నకేశవ కాలనీ ఎదురుగా ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశం సభాస్థలి వద్ద వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు, అనంతరం సభలో ప్రసంగించిన అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి చేరుకుంటారు.

## ఏగువ పల్నాడు ప్రజల 70ఏళ్ల కల "వరికపుడిశెల"

ఈ ప్రాజెక్టులో ఎవరు కృషి ఎంత ? (చంద్రబాబు, వైయస్సార్, జగన్)

**రాజధాని వార్తలు, అమరావతి:** ఎగువ పల్నాడు ప్రాంత ప్రజల సాగు త్రాగునీటికి ఎంతో ముఖ్యమైన వరికపుడిశెల ప్రాజెక్ట్ వలన అత్యంత కరువుతో ఇబ్బంది పడుతున్న గుంటూరు జిల్లాలోని వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, మండలాలు ప్రకాశం జిల్లాలోని పుల్లల చెరువు మండలం ప్రయొజనం పొందుతాయి. ఈ నాలుగు మండలాలు మెట్ట ప్రాంతం, గిరిజన ప్రాంతం,

2లో

# మన పిల్లలు జాతీయ స్థాయిలో రాణించేలా చర్యలు

- బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**రాజధాని వార్తలు, తాడేపల్లి:** దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ..రాష్ట్రంలోని బాలబాలికలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మనం మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువు. ఆ దిశగా అడుగులు వేస్తూ, ప్రపంచస్థాయి విద్యకు పెద్దపీట వేస్తూ, ఇంగ్లీష్ మీడియం బోధనను తీసుకువచ్చాం.

మన పిల్లలు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత పెంచాం.

అంగన్‌వాడీల నుంచి కాలేజీల వరకు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చాం. దేశ



తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళులు. మరియు రాష్ట్రంలోని బాలబాలికలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు అంటూ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్ చేశారు.

Wanted News Conributors in AP, TS for Rajadhanivartalu.com website and also News Paper - Rajadhani Vartalu daily.

If you are a computer savvy, can write in English and Telugu, Have got print and digital media media experience , they you may be a fit for our Organization

Call us to find more about us and see if you like work in a thriving environment

9985253306

## నేటి బాలలే రేపటి పౌరులు : సెర్ఫ్ సిఇఓ మహ్మద్ ఇంతియాజ్



నేటి బాలలే రేపటి పౌరులు : సెర్ఫ్ సిఇఓ మహ్మద్ ఇంతియాజ్

**రాజధాని వార్తలు, అమరావతి:** **దేశ తొలి** పిల్లలచే చాచా నెహ్రూగా అభిమానించబడే నెహ్రూ పుట్టినరోజున దేశమంతటా బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ సమగ్ర గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ముఖ్య కార్య నిర్వహణధికారి ఎ.ఎమ్.డి.ఇంతియాజ్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, ఎన్ టి ఆర్ పరిపాలనా భవనం లోని సెర్ఫ్ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని "చాచా నెహ్రూ చెకుముకి అవార్డు" ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సెర్ఫ్ సిఇఓ ఇంతియాజ్ నెహ్రు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీకి అభిమాన నాయకులైన జవహర్ లాల్ నెహ్రూ స్వతంత్ర భారతావనికి తొలి ప్రధానిగా భాద్యతలు చేపట్టారని వివరించారు. అనంతరం విద్యార్థులకు అవార్డు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ సమరం, ఎస్.ఆర్.ఆర్.చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఎస్.రామచంద్ర రావు, డి.ఎస్పీ.ఎన్.బి.ఎమ్.మురళీకృష్ణ, గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్టు వ్యవస్థాపకులు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ షబ్బీర్, అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆపన్న హస్తం

**- భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాల సందర్భంగా నలుగురికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం: జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్..**

**- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లబ్ధిదారుల ధన్యవాదాలు**

**రాజధాని వార్తలు,అమరావతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం ప్రత్యేకకార్యక్రమంలో పాల్గొన్నారు. మైనారిటీ సోదరులను ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత అవార్డుల ప్రదానోత్సవాన్ని ముగించుకొని క్యాంపు ఆఫీసుకు తిరిగి వెళ్తున్న సమయంలో స్టేడియం వద్ద పలువురు తమ పిల్లల వైద్య అవసరాల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి ఆర్థిక సహాయం కోరుతూ ముఖ్యమంత్రికి వినతులు అందించగా.. తప్పకుండా ఆదుకుంటానని.. అధైర్య పడవద్దని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.



రాజధాని వార్తలు

## రికార్డు స్థాయిలో సంక్షేమం...

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కంటే రికార్డు స్థాయిలో సంక్షేమం చేస్తోందని చెప్పాలి. చాలా మంది అక్షరాస్యులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు , కొంతమంది ఆర్థికంగా బలహీనంగా ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల అభిప్రాయం గా చూడవలసిందే. ఐతే పాఠశాలలకు నాడు నేడు వంటి కొన్ని సంక్షేమ పథకాల విషయంలో ఇది ప్రశంసనీయమ్. అలాగే %ఎంతీ% ఆరోగ్య శ్రీ ద్వారా ఆరోగ్య సంరక్షణ స్కీం బావుందని చెప్పవచు. చాలా మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం ద్వారా విద్యను ప్రోత్సహిస్తుంది ప్రభుత్వం. కానీ ఇసుక పాలసీ విషయంలో గత ప్రభుత్వం కంటే ఇసుక లభ్యత ఖరీదు గా ఉంది. దీనిపై ప్రభుత్వ వర్గాలు దృష్టి పెట్టాలి. ఇక మద్యం మాత్రం గత ప్రభుత్వాల కంటే ఖరీదుగా ఉంది.

కులాల సామాజిక ఇంజినీరింగ్ ద్వారా వివిధ వ్యక్తులకు చాలా పోస్టులు ఇవ్వడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్లస్‌గా కనిపిస్తోంది. ఉపాధి విషయానికొస్తే రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ప్రతి ఏటా జాబ్ కొరకు ఎదురు చూస్తోన్న పరిస్థితి. హైదరాబాదు లేదా బెంగళూరులో లేదా ఇంకా వేరే రాష్ట్రం లో ఉద్యోగాలను వెదుక్కునే పరిస్థితి ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో గత 4 ఏళ్లలో కంపెనీలు రాలేదని యువతో వాపోతోంది.

కానీ ప్రభుత్వమేమో గ్రామ సచివాలయం , వాలంటీర్ ఉద్యోగాల ద్వారా దాదాపు 4 లక్షల ఉద్యోగాలు సృష్టించామని ధీమాగా చెప్తోంది. మరి ఎన్నో సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఇతర రాష్ట్రాలకు పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందనేది సత్యం. మొత్తమ్మీద ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి కంటే సంక్షేమ కార్యక్రమాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యం ఇస్తుందని ఆశిద్దాం. లేక పోతే ప్రజల అగ్రహాలను ఎదుర్కోవలసిందే . ..

# ఏగువ పల్నాడు ప్రజల 70ఏళ్ల కల "వరికపుడిశెల"

(1వ పేజీ తరువాయి)

త్రాగునీటిలో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉన్నందునా ప్రజలు అనారోగ్య బారిన పడుతున్న ప్రాంతం, కరువుతో, వలసలతో తీవ్రమైన అనావృష్టి ప్రాంతం ఇది. నాగార్జున సాగర్ నిర్మాణ సమయంలో ప్రభుత్వం నియమించిన ఖోస్లా కమిటి ఈ ప్రాంతానికి ప్రత్యేక రాయతీలు ఇచ్చి కరువు బారి నుండి కాపాడమని సిఫార్స్ చెసింది కూడ అయినా తీవ్రమైన నిలక్ష్యానికి గురైన ప్రాంతం.

5-3-1996న చంద్రబాబు వరికపుడిశెల పేరుతో శిరిగిరిపాడు దగ్గర ఎలాంటి అనుమతులు రాకుండానే శంకుస్థాపన చేసారు, తరువు వాత ఆయన ఉన్న 9 ఏళ్ళు దాని మాట ఎత్తలేదు, నిధులు కేటాయించలేదు, కనీసం అనుమతులు సాధించడానికి కూడా ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. ఆయన నాడు వేసిన శిలాఫలకం కూడా ఎలిచిపోయింది.

12 సంవత్సరాల తరువాత వైయస్సార్ గారు 2008 సెప్టెంబర్లో గంగల కుంట దగ్గర ఈ ప్రాజక్ట్ కి శంకుస్థాపన చేసి 100 కోట్లు విడుదల చెసారు, ఆ సందర్భంలో వైయస్సార్ గారు బచావత్ అవార్డు ప్రకారం 10 వేల ఎకరాల సాగునీటి అనుమతి ఉన్నది కాబట్టి ఈ ప్రాజెక్ట్ ని క్రమ క్రమంగా విస్తరించి, ఈ నాలుగు మండలాలకి త్రాగునీరు సాగు నీరు అందిస్తాను అని సభలో అన్నారు, దురదృష్ట వశాత్తు ఆయన సరిగ్గా సంవత్సరానికి మరణించారు ఆయన దూరమైన తరువాత దీనిని పట్టించుకునే వాడు కరువైపోయాడు.

అయితే రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పల్నాడు ప్రజల ఆవేదనని పట్టించుకోకుండా ఈ ప్రాజెక్టు ఊసే ఎత్తకుండా ఏకంగా ఈ ప్రాజెక్టుని 30-7-2015 న రద్దు చేస్తునట్టు ప్రకటించాడు. ఈ నేప్థ్యంలో నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ గారు 2016 మేలో మాచర్లలో కరువు దీక్ష చేపట్టారు. ఆ సమయంలో తాము అధికారంలోకి వస్తే పల్నాడును సస్యశ్యామలం చేసే వరికపూడిశెల ప్రాజెక్టును ఖచ్చితంగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

దీంతో ఎప్పటిలాగే ప్రజలని మోసం చేసే ఆలోచనా విధానం ఉన్న చంద్రబాబు సరిగ్గా ఎన్నికలకు ముందు 2019 ఫిబ్రవరి 6వ తేదీన జీవో నెం.104 ద్వారా వెల్దుర్తి మండలంలోని 24,900 ఎకరాలకు నీరు అందించడానికి 340 కోట్లకు వరికపూడిశెలకు పాలనాపరమైన అనుమతి ఇస్తునట్టు ప్రకటించాడు. అప్పుడు కూడా కనీసం పర్యవరణ , అటవీ అనుమతులు లేకుండానే ప్రజలని మభ్యపెట్టి ఓట్లు దండుకునే కార్యక్రమం చేశాడు. అసల బాబు గారు 5-3-1996న ఎందుకు శంకుస్థాపన చెసినట్టు 30-7-2015న ఎందుకు రద్దు చెసినట్టు ???? ఇప్పుడు మళ్ళీ ఎందుకు ఈ పరిపాలనా అనుమతుల డ్రామా అంటూ పల్నాడు ప్రజలు తీవ్రంగా నిరసించారు.

ఇక 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ గారు పల్నాడు ప్రజలకి హామీ ఇచ్చిన విధంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత కీలకమైన వరికపూడిశెల ప్రాజెక్టుపై దృష్టి పెట్టారు. పల్నాడు ప్రజల 7 దశాబ్దాల స్వప్నం సాకారం చేసేందుకు నడుం బిగించారు. పులుల అభయారణ్యంలో వరికపుడిశెల ఎత్తిపోతల, పైపులైన్ పనులు చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలంటూ సీఎం వైఎస్ జగన్ కెంద్రానికి పలుమార్లు చేసిన విజ్ఞప్తికి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ అంగీకరించింది. వరికపుడిశెల ఎత్తిపోతలకు ఏప్రిల్ 28న అటవీ మంత్రిత్వశాఖ అనుమతి ఇచ్చింది.

దీంతో వరికపుడిశెల ఎత్తిపోతల తొలి దశ పనులను 340.26 కోట్లతో మాచర్లలో సీఎం జగన్ గారు ప్రారంభించనున్నారు. తొలి దశ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి. అధునాతన పైప్డ్ ఇరిగేషన్(పూర్తిగా పైపులైన్ల ద్వారా) పద్ధతిలో 24,900 ఎకరాలకు నీళ్లందించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఎగువ పల్నాడు ప్రజల కలని తీర్చి వారి గొంతుని , భూమిని తడిపిన వ్యక్తిగా సీఎం జగన్ గారు చరిత్రలో నిలిచిపోతారు.

## మా బీసీలకు మీరే కావాలి

■ మా బీసీలకు మీరే కావాలి జగనన్న-మళ్లీ మా సీఎంగా మీరే రావాలి జగనన్న

దేశ జనాభాలో 54 శాతంగా ఉండి, అన్ని రంగాలలో, అన్ని విధాలా వెనుకబడి ఉన్న, బలహీన వర్గాలమైన మా బీసీలకు మీరు సీఎం అయినాకే మా పిల్లల చదువులు బాగున్నాయి.. చిన్నవే అయినా, మా వ్యాపారాలు-వ్యవసాయం బాగున్నాయి... మా ఇంటిల్లపాది ఆరోగ్యం బాగుండేలా, అన్నీ నువ్వే అండగా ఉంటున్నావ్... నవరత్నాల పథకాలతో నేరుగా మా అకౌంట్లలో నగదు బదిలీ చేసి ఆదుకుంటున్నావ్... దానితో మా 139 బీసీ కులాల వాళ్లకు కడుపునిండా తిండి, చేతినిండా పని దొరికి, కంటి నిండా నిద్రపోతూ ఎంతో సంతృప్తిగా ఉంటున్నామని, ప్రముఖ బీసీ నేత,నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణ మూర్తి సంతోషం వ్యక్తపరిచారు. జనాభా లెక్కల సేకరణలో అన్ని కులాల జనాభా ఎంతెంతో తెలిస్తేనే వాళ్లకు బడ్జెట్లో గాని, ప్రజాప్రతినిధులుగా పదవులు, హెూదాల్లో గాని,కనీస అవసరాలతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనలో గాని వాటా, కోటాలను సమకూర్చడం కుదురుతుందని, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆలోచనగా ఉన్నదన్నారు. బీహార్ తర్వాత ఏపీలో జనగణనలో కుల గణనను వెంటనే చేపట్టి,చరిత్ర సృష్టించిన జగనన్నకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మహిళా బిల్లుకు ఆమోదం తెలుపుతూనే, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళకు సబ్కోటా కావాలని సవరణ కోరి, బలహీనవర్గాలకు చెందిన మా బీసీ మహిళలు కూడా చట్టసభల్లో ఉండాలన్న సీఎం జగనన్నకు మా కృతజ్ఞతాభివందనాలన్నారు. మా అవసరాలేంటో మాకే తెలియని, మా ఆకాంక్షల్ని బలంగా దేశానికి ఎలా చెప్పాలో తెలియని, అన్ని రంగాలలో బలహీనులమైన మా బీసీలకు, పంచాయితీ నుండి పార్లమెంటు వరకు అన్ని స్థాయిల్లో రిజర్వేషన్లు ఉండాల్సిందేనంటున్నారు.. మన జగనన్న... ముఖ్యంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో చట్టసభల్లో బీసీలకు, వారి జనాభా దామాషా మేరకు, 50 శాతం రిజర్వేషన్లు ఉండాలన్న, చారిత్రాత్మక ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టించినందుకు, మా బీసీలందరం కృతజ్ఞులమై ఉంటామన్నారు.

సీఎం జగన్ నాలుగున్నర ఏళ్ల పాలనలో పేదలు, బడుగులందరి సంక్షేమం, అభివృద్ధిల కోసం నగదు బదిలీ (డిబిటి) విధానంలో రూ2.38 లక్షల కోట్లు, నగదు బదిలీయేతర(నాన్ డిబిటి ) విధానంలో మరో రూ2.33 లక్షల కోట్లు, మొత్తంగా రూ 4.71 లక్షల కోట్లు ఖర్చుపెట్టి, కుల, మత, ప్రాంత, పార్టీ వంటి వివక్షతలకు తావు లేకుండా, అవినీతికి, ఎవరి సిఫారసులకు ఆస్కారం లేకుండా, అర్హతలే ప్రాతిపదికగా, ప్రజలందరి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న మీకు, మా అందరి పేదలు బడుగుల పక్షాన లాల్ సలాం.. నీల్సలామ్లు... తెలుపుతున్నామన్నారు. మా పెత్తందారీ బహుజనవాద, సామ్యవాద పార్టీల నాయకులు మీతో కలిసి రామంటున్నప్పటికీ, పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలమైన మేమంతా, మీ హస్తాల్ని బలోపేతం చేసేలా, మీ కండగా ఉంటామంటూ ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. మా నమ్మకం మీరే జగనన్న... అన్ని విధాలా మమ్ములను ఆదుకుంటూ, కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మీ పైనే మా విశ్వాసం జగనన్న...అంటూ అన్ని వర్గాల ప్రజలు జై జగన్.. జై జై జగన్... అంటూ జగన్ నినాదాలతో జేజేలు పలుకుతున్నారన్నారు

అందుకే మన పార్టీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ... చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో, వేరే పార్టీల నాయకులు ఎవరు ఎన్నెన్ని అబద్ధాలు చెప్పినా వినకుండా, జగనన్న ప్రభుత్వం వల్ల నేరుగా, మా కుటుంబాలకు మాకు ఎంతగానో లబ్ది/మేళ్లు జరిగాయి కాబట్టి, మాకు మేమే అందరం కూడబలుక్కొని, వేల సంఖ్యలో పాల్గొని, బస్సు యాత్రను జైత్రయాత్రలా సాగిస్తున్నామన్నారు. ప్రతిరోజు యాత్ర ముగింపు లో, రాష్ట్రంలో మూడు ప్రాంతాల లోని, మూడు నియోజకవర్గాల కేంద్రాల్లో జరిగే బహిరంగ సభలకు భారీ ఎత్తున పాల్గొంటూ, మా పేదలు, బడుగుల పక్షాన మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నారాయణమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

# ముస్లిం స్త్రీలు ధీర నారీమణులు

గత కొన్ని దశాబ్దాలుగా చాలామందిలో ఓ అపోహ ఉంది.ముస్లిం స్త్రీలు బానిసల్లా జీవిస్తుంటారని,నాలుగు గోడల్లో నలిగిపోతారని భావిస్తూ ఉంటారు.నేటి పురుషాధిక్య వ్యవస్థలో అన్ని సమాజాల్లోని స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలే ముస్లిం స్త్రీలు ఎదుర్కోవచ్చునేమో కానీ కేవలం ముస్లిం స్త్రీలు మాత్రమే సమస్యలు ఎదుర్కొంటున్నారనేది దుష్ప్రచారం మాత్రమే.ఒక పథకం ప్రకారం కుట్రపూరితంగా యూరప్ సామ్రాజ్యవాదులు, దేశీయ ఫాసిస్టులు తమ గుప్పిట్లో ఉన్న మీడియా ద్వారా ఇస్లామోఫోబియాను పెంచి పోషించారు.ముస్లిం స్త్రీలు, పురుషుల మధ్య ఎడం పెంచే పథకాలు రచిస్తున్నారు.ఈ కుట్రలేవీ ముస్లిం సమాజంలో అమలయ్యే అవకాశాలు లేవు.ముస్లిం స్త్రీలు ఆత్మవిశ్వాసానికి నిలువెత్తు నిదర్శనాలు.తమ సాంస్కృతిక విలువలను కాపాడుకుంటూనే ఎలా ధైర్యంగా బతకాలో వారికి తెల్సు. మొత్తం ముస్లిం సమాజం సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనంలో ఉందన్నది నిజం.అంతేకాని కేవలం స్త్రీ మాత్రమే కాదు.అలాగని మతఛాందసం అసలు లేదని కాదు.సరియైన ఇస్లామియా ధార్మిక పరిజ్ఞానం లేని కొంతమంది ఒకటీ అర మత పండితులు జారీ చేసే అర్థం పర్థం లేని ఫత్వాలు ముస్లిం స్త్రీ స్థానం పట్ల అపోహలు పెంచుతున్న విషయం వాస్తవమే.నిజానికి ఈ ఫత్వాల వెనకున్నది ఆర్థిక, రాజకీయ కారణాలే అని సునిశితంగా పరిశీలించిన వారెవరికైనా అర్థమతుంది.

ఇస్లాం వరకట్నం నిషేధించి స్త్రీ ఆర్థిక భద్రత కొరకు ఖచ్చితంగా పురుషుడు మహర్ చెల్లించాలని చెప్పింది. పురుషునిపై ఆర్థికంగా ఆధారపడే దుస్థితి నుండి తప్పించేందుకు తండ్రి ఆస్థిలో,భర్త ఆస్థిలో,కుమారుని ఆస్థిలో,సోదరుని ఆస్థిలో కూడా హక్కును కల్పించింది.కానీ ముస్లిం సమాజంలో ఇవేమీ అమలు కావటం లేదన్నది నిజం.వీటిపై దృష్టి పెట్టి పురుష సమాజాన్ని సంస్కరించాల్సిన కొంతమంది మత పండితులు మౌలిక సమస్యలను విస్మరించి సమాజ ప్రగతికి ఏధంగానూ ఉపయోగపడని సునిశిత విషయాలకే ప్రాధాన్యం ఇవ్వటం శోచనీయం. ఈ స్థితిపై ముస్లిం స్త్రీలు ఇస్లాం స్ఫూర్తితో ఉద్యమించాల్సిన అవసరం ఉంది."ధర్మం ప్రకారం పురుషులకు కల అన్ని హక్కులూ మహిళలకూ ఉన్నాయని పవిత్ర ఖుర్ఆన్ బోధిస్తుంది. జ్ఞానార్జన ముస్లిం స్త్రీ,పురుషుల విధియై ఉన్నది అని చెప్పిన మహాప్రవక్త ముహమ్మద్(స)బోధ సాక్షిగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేయాలి.ముస్లిం స్త్రీలు కేవలం పిల్లల్ని కంటూ ఇంటికే పరిమితమవ్వాలనే భావన ఇస్లాంకు సంబంధించింది కాదు.

కుటుంబ పోషణకు సంబంధించిన ప్రధాన బాధ్యత పురుషునిపై మోపబడింది.అంతే తప్ప అవసర మనుకున్నప్పుడు స్త్రీలు ధర్మసమ్మతమైన ఏ ఉపాధి రంగంలోనైనా అడుగుపెట్టవచ్చు.స్వయాన ప్రవక్త(స)సతీమణి ఖతీజా (ర)వ్యాపారం నిర్వహించారు. ఆయన మేనత్త సఫియా గారు కోట రక్షణకు నిలబడ్డారు.కుమార్తె ఫాతిమా(ర)సైనికులకు వైద్య సేవలందించారు.ప్రవక్త గారి కాలంలో అస్మా సాలెహా మహిళా నాయకురాలిగా,రబియా గొప్ప సూఫీ కవయిత్రిగా ఖ్యాతి గడించారు.ప్రవక్త ముహమ్మద్(స) వీరందరినీ ప్రోత్సహించారు. ఇలాంటి చైతన్యానికి ముస్లిం స్త్రీలు ప్రతీకలు. ఈ చైతన్యమే ముస్లిం స్త్రీలను షాహిన్ బాగ్ ఉద్యమకారిణులుగా మలిచింది.

తలపై హిజాబ్ చుట్టుకున్న ప్రతి స్త్రీపై,టోపీ,గడ్డం పెట్టుకున్న ప్రతి ముస్లిం పురుషునిపై మతఛాందస ముద్ర వేయాలని చూడటం అనాగరికం.ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడుతున్న పలస్తీనా స్త్రీల నుండి మొదలు ఫాసిజానికి వ్యతిరేకం గళమెత్తిన భారతీయ ముస్లిం స్త్రీల వరకూ అందరూ హిజాబ్ ధరించేవారే.కనుక హిజాబ్ను ,టోపీ,గడ్డాలను వెనుకబాటుతనంగా ప్రచారం చేయటం కుట్ర తప్ప మరేమీ కాదు.ప్రతి పురుషుడు ఇంట్లో ప్రవేశించే ముందు భార్యకు సలాం చేసి మరీ ప్రవేశించాలని చెప్పి దైవప్రవక్త ముహమ్మద్(స)పురుషాహంకారాన్ని తుత్తునియలు చేసారు.సర్వ విషయాలలోనూ భర్త భార్య అభిప్రాయాలను గౌరవించాలని బోధించారు.ధర్మసమ్మతమైన ప్రతి విషయంలోనూ భార్య అనుమతి తప్పనిసరి.

ముస్లిం పురుషులు స్త్రీలను రాచిరంపాన పెడ్తారనే ప్రచారాన్ని చేసేవారికి,నమ్మేవారికి ముస్లిం కుటుంబాల్లో ఉండే అన్యోన్యతలు ,ప్రేమానురాగాలు తెలియవు.తన ఇంటిలో ముస్లిం స్త్రీ ఓ రాణిలా జీవిస్తుందనేది నిజం.

రాజరిక వ్యవస్థలో స్త్రీలను బానిసలుగా, ఫ్యూడల్ వ్యవస్థలో పనిముట్టుగా,నేటి ఆధునిక వ్యవస్థలో స్వేచ్ఛ ముసుగులో స్త్రీని కేవలం ఓ అంగంగా ,డబ్బులు సంపాదించే యంత్రంలా మార్చిన నయా పురుష ప్రపంచ కుట్రల్ని నేటి ఆధునిక స్త్రీ అర్థం చేసుకోవాలి.ఈ కుట్రలకు లొంగకుండా ముస్లిం స్త్రీలు తమ సంస్కృతిని పరిరక్షించుకుంటూనే తమ హక్కుల కోసం,స్వయం సమృద్ధి కోసం పోరాడాలి.

ఏ సమాజంలో అయితే స్త్రీలకు సరియైన స్థానం ఉండదో ఆ సమాజం అభివృద్ధి చెందదు.ఈ వాస్తవాన్ని గ్రహించి పాలకులు ముస్లిం స్త్రీల విద్యాభివృద్ధికి నిజాయితీగా కృషి చేయాలి.రంజాన్ మాసంలో వచ్చే జకాత్ సొమ్ముతో బాలికల పాఠశాలలు స్థాపించే బాధ్యత ముస్లిం పురుష ప్రపంచం తలకెత్తుకోవాలి.ఈ క్రమంలో జాగృతమై తమ హక్కుల కోసం గొంతెత్తుతున్న అన్ని వర్గాల మహిళలతో కల్సి ఉద్యమించటం,అవసరమైతే నాయకత్వం వహించటం ముస్లిం స్త్రీల చారిత్రక బాధ్యత.

– కవి కరీముల్లా

### రాజధానిలో పైపుల చోరీ కేసులో ముగ్గురు అరెస్టు.

తుళ్లూరు: రాజధాని అమరావతి ప్రాంతంలో పైపులను చోరీ చేసి అమ్ముకుంటున్న ముగ్గురు దొంగలను తుళ్లూరు సి ఐ ఆనందరావు నేతృత్వంలో అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం తుళ్లూరు సిఐ ఆనందరావు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ తుళ్ళూరు మండలంలో రాజధాని అమరావతి లో ఐరన్ వాటర్ పైపులు తస్కరించిన కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గ్యాస్ కటర్ తో ఐరన్ పైపులు ముక్కలు ముక్కలుగా చేసి స్క్రాప్ క్రింది అమ్ముకుంటున్నారని, అయినవోలు దొండపాడు ప్రాంతాల్లో 3, 90,000 విలువ ఉంటుంది అన్నారు. బి ఎస్ ఆర్ కంపెనీకి చెందిన ప్రతినిధులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. మంగళగిరి మండలం కొలనుకొండ గ్రామానికి చెందిన రామిశెట్టి కృష్ణారావు ఈ దొంగతనాలకు ప్రధాన మూల కారకుడు అని సీఐ వెల్లడించారు. దుగ్గిరాల మండలం చిలుమూరు గ్రామానికి చెందిన గ్యాస్ కట్టర్ షేక్ ఫిరోజ్ తో పాటు తాడేపల్లి మండలం పూల మార్కెట్ కు చెందిన బా రెడ్డి రామిరెడ్డి స్క్రాప్ కొనుగోలు చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి ...వీళ్ళందరూ ఈ దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించారుఈ కేసుకు సంబంధించి మరి కొంతమంది పరారీలో ఉన్నట్టు తెలిపారు.

### ఓటర్ల సహాయ కేంద్రమును ప్రారంభించిన డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్

సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాల్లో ఓటర్ల సహాయ కేంద్రాన్ని పూర్వ ఎన్నికల అధికారి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రారంభించి ప్రసంగించారు. ప్రారంభ సభ కు సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డీ అధ్యక్షత వహించారు.ఓటర్ల అవగాహన కోసం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004250264 ను ఆవిష్కరించారు.

వాట్సాప్ నెంబర్ 8790005577 ను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి, నూతనంగా ఓటర్లుగా నమోదు కావడానికి, అనర్హత ఓట్లను తొలగించుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ను వాట్సాప్ నెంబర్ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ డిసెంబర్ 2, 3 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ బూతుల వద్ద ఓట్ల పరిశీలన కార్యక్రమం అధికారికంగా జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# సామాజిక, సాధికారతా సురక్షను కల్పించడమే లక్ష్యంగా...



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** అన్ని వర్గాలలోని నిరుపేదలకు సామాజిక, సాధికారతా సురక్షను కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రంలో బుధవారం నుండి సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమం, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మంత్రి వేణుగోపాల కృష్ణ జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభిస్తున్న సమగ్ర కులగణన కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుక బడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు అన్ని వర్గాలలోని పేదలకు విద్య, సంక్షేమం, నివాసం వంటి అంశాలలో ప్రాధాన్యత కల్పించే దిశగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కుల గణన ప్రక్రియకు శ్రీకారం చుట్టారని తెలిపారు. గత ఏప్రియల్ 11వ తేదీన మహాత్మా జ్యోతీభా పూలే జయంతి సందర్భంగా 139 బిసి కులలాతో పాటు, ఎస్సీ, ఎస్టీ, మైనాటీ వర్గాలు, ఉన్నత వర్గాలలో పేదరికంలో మగ్గుతున్న కులాలను గుర్తించి వారి సంక్షేమం, అభ్యున్నతి ప్రణాళికల రూపకల్పన చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సమగ్ర కుల గణన కార్యక్రమ నిర్వహణకు నిర్ణయం ప్రకటించారని తెలిపారు.

ఇందుకనుణంగా ఈ కుల గణన ప్రక్రియ ఈనెల 15వ తేదీ నుండి పవిత్రమైన కార్తీక మాసంలో సమున్నత ఆశయంతో ప్రారంభిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో తొలుత 5 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పైలెట్ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని చేపట్టి, నిర్వహణ, విధాన పరమైన అంశాలను క్రోడీకరించి రాష్ట్రమంతటా ఈ బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. జాయింట్ కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ ఈ నెల 15, 16 తేదీలలో అన్ని జిల్లా కేంద్రాల్లో అన్ని కులాలకు చెందిన పెద్దలు, మేధావులు, కుల సంఘాల ప్రతినిధులు సంఘాల నేతలు, ప్రతినిధుల నుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తారని, వీటిని కుల గణన కార్యక్రమంలో పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కుల గణన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 5 చోట్ల ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ నెల 17వ తేదీన రాజమహేంద్రవరం, కర్నూలులలోను, 20వ తేదీన విశాఖపట్నం, విజయవాడలలోను, 24వ తేదీన తిరుపతిలోను ఈ సదస్సులు జరుగతాయని మంత్రి తెలియజేశారు.

నవరత్న ప్రాధాన్యతా కార్యక్రమాల ద్వారా పేదలకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి బాంధవుడిగా నిలిచారని, కుల గణన సమచారంతో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలతో పాటు ఉన్నత వర్గాలలో పేదరికాన్ని అనుభవిస్తున్న కులాలకు కూడా సంక్షేమ ఫలాలను అందించేందుకు వీలుకానుందన్నారు. అన్ని కులాల సమాన స్థాయిని సాధించి, సామాజిక న్యాయానికి ఆంధ్రపదేశ్ చిరునామాగా నిలువబోతోదన్నారు. బిసి సంక్షేమ మంత్రిగా ముఖ్యమంత్రి సదాశయ సాధనలో ఆయన వెంట నడుస్తూ ఈ బృహత్తర, చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనడం తన అదృష్టమని మంత్రి వేణుగోపాల కృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమగ్ర కుల గణన కార్యక్రమంలో అన్ని కులాల, వర్గాల ప్రజలు చైతన్యవంతంగా పాల్గొని, ఆదర్శ సమ సమాజ సాధనలో భాగస్వాములు కావాలని మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.




# రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలపై...

**● రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలపై డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే**

**-కొమ్మారెడ్డి పట్టాభిరామ్ – టీడీపీ జాతీయ అధికారప్రతినిధి**

● జగన్ రెడ్డి ఇసుకదోపిడీ బయటపెడుతున్న మీడియాపై..టీడీపీపై చిందులు తొక్కడం ఆపేసి, వెంకటరెడ్డి ముందు తాము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలి

● జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థే రాష్ట్రంలో ఇసుకతవ్వకాలు సాగిస్తుంటే.. దాని కాలపరిమితి నిజంగా ప్రభుత్వం పొడిగిస్తే, దానికి సంబంధించిన ఆధారాలు ఎందుకు బయటపెట్టడం లేదు?

● జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారే రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు జరుపుతుంటే.. 2023 మే నుంచి వారు ఎందుకు జీఎస్టీ రిటర్నులు ఫైల్ చేయడంలేదు?

● జీఎస్టీ రిటర్న్స్ ఫైల్ చేయకుండా జయప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరుతో వే బిల్లులు ఎందుకు ఇస్తున్నారు.. ఎలా ఇస్తున్నారు?

● రాష్ట్రంలో ఇసుకరీచ్ లను నిర్వహిస్తున్నది జయప్రకాశ్ పవర్ వెంచర్స్ కాదు.. జగన్ రెడ్డి అతని ఇసుకమాఫియా అని స్పష్టమవుతోంది.

● టీడీపీ ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇవ్వడం నేరమంటున్న సీఐడీకి.. కళ్లముందు విచ్చలవిడిగా సాగుతున్న జగన్ రెడ్డి అండ్ కో ఇసుక దోపిడీ కనిపించడం లేదా?

● ఇసుక దోపిడీపై తమవద్ద ఉన్నఆధారాలతో సీఐడీకి ఫిర్యాదు చేస్తాం. ఏ-1గా జగన్ రెడ్డిపై.. ఏ-2గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై.. ఏ-3గా వెంకటరెడ్డిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి వారిని విచారించే ధైర్యం సీఐడీ చీఫ్ సంజయ్ కు ఉందా?

● కేంద్రప్రభుత్వ విచారణ సంస్థలైన విజిలెన్స్..సీఐడీ..ఈడీ దర్యాప్తు జరిపితేనే జగన్ రెడ్డి ఇసుక మాఫియా గుట్టుమట్లు ప్రపంచానికి తెలుస్తాయి

● ఇసుక, మద్యం..ఇతర కుంభకోణాలతో కొల్లగొట్టే వేలకోట్లతో ఓట్లు కొని వచ్చేఎన్నికల్లో గెలవాలన్నదే జగన్ రెడ్డి పన్నాగం

మంగళగిరి: ఇసుకాసురుడు జగన్ రెడ్డి ఇసుకమాఫియా సాగిస్తున్న దోపిడీపై... క్షేత్రస్థాయిలో రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై టీడీపీ పోరాటం చేస్తోందని, అలానే ప్రధాన ప్రసార మాధ్యమాలన్నీ కూడా పాలకుల ఇసుకదోపిడీని ఎప్పటికప్పుడు ఆధారాలతో ప్రజల ముందు ఉంచుతున్నాయని, మరోపక్క ముఖ్యమంత్రి కొత్త ఇసుక పాలసీ పేరుతో టెండర్ల నిబంధనలు అన్నీ మార్చేసి తమ్ముడు అనిల్ రెడ్డికి, తన బినామీలకు ఏపీలోని ఇసుక రీచ్ లు గంపగుత్తగా అప్పగించడానికి తెరవెనుక ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాడని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి ఇప్పటికీ వాస్త వాలు దాచి, ప్రజల్ని నమ్మించే ప్రయత్నంచేస్తూ, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థే ఇసుక తవ్వకాలు జరుపుతోందని దోపిడీని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి మీడియాపై... టీడీపీపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని విలేకరుల సాక్షిగా ఆధారాలతో ఖండించారు.

" ప్రభుత్వం పైకి జయప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరు చెబుతూ, యథేచ్ఛగా జిల్లాలవారీగా జగన్ రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తున్న వైసీపీ ఇసుక మాఫియా డాన్ల ద్వారానే ఇసుక తవ్వకాలు సాగిస్తోంది. వాస్తవాలు బయటపెడుతున్న ప్రతిపక్షాలు.. మీడియాపై మంత్రులు.. వెంకటరెడ్డి లాంటి అధికారులు తమ అక్కసు వెళ్లగక్కుతున్నారు. వెంకటరెడ్డి అయితే ఒకడుగు ముందుకేసి, మీడియాపై మండిపడుతూ, ముఖ్యమంత్రిపై అకారణంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎగిరిపడ్డాడు. ఆయన వాదనే నిజమైతే తాము అడిగే ప్రశ్నలకు ఏం సమాధా నం చెబుతాడు? నిజంగా జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారి లీజు కాలపరిమితిని జగన్ ప్రభుత్వం పొడిగించి ఉంటే, దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ (అగ్రిమెంట్ కాపీలు,ఇతర వివరాలు) ఎందుకు బయటపెట్టడం లేదో సమాధానం చెప్పకుండా వెంకటరెడ్డి, మరికొందరు అధికారులు జగన్ మెప్పుకోసం మీడియాపై, టీడీపీపై నోరుపారేసుకుంటున్నారు. టెండర్ గడువు ముగిశాక మరలా కాలపరిమితి పెంచడానికి వీల్లేదు. పోనీ పెంచినట్టయితే.. దానికి సంబంధించిన సమాచారం ప్రజల ముందు ఉ ంచడానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది? ఇవన్నీ గమనించాకే టీడీపీకి... ప్రజలకు అనుమా నాలు ఎక్కువయ్యాయి. గతంలో ప్రభుత్వం జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు ఇచ్చిన ఇసుక తవ్వకాల టెండర్ గడువు మే 2023 నాటితో ముగిసినా, ఆసంస్థే ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక తవ్వకాలు సాగిస్తోంది.. వారికి మరికొంతకాలం ప్రభుత్వం సమయం ఇచ్చిందని చెబుతున్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి, ప్రభుత్వ వాదనల్లో ఎంత నిజముందో పరిశీలిద్దాం..!

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ జీఎస్టీ చెల్లింపుల వివరాలు... ప్రభుత్వ దొంగ వేబిల్లులు చూశాక రాష్ట్రంలో జరుగుతున్నఇసుక తవ్వకాలకు, జయప్రకాశ్ సంస్థకు ఎలాంటి సంబంధంలేదని.... వెంకటరెడ్డి చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలని తేలిపోయింది

ఇసుక తవ్వకాలకు సంబంధించి జగన్ రెడ్డి సర్కార్ వాదనే నిజమైతే... ఇప్పటికీ జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థే ఇసుకతవ్వకాలు సాగిస్తున్నట్టయితే, ఆ సంస్థ జీఎస్టీ రిటర్న్స్ ఫైల్ చేయాలి. ఆ రిటర్న్స్ ను టీడీపీ పరిశీలిస్తే.. వాస్తవాలు బయటకు వచ్చాయి. జీఎస్టీ విభాగానికి జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ సమర్పించిన వివరాలు ఇలా ఉన్నా యి. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ పేరుతో ఉన్న జీఎస్టీ నంబర్ 37%ూూూాజజీ6297ఖ1%0. ఆ నంబర్ పై జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారు, 2023–24 ఏప్రియల్ వరకు జీఎస్టీ రిటర్న్స్ ఫైల్ చేశారు. తరువాత మే, జూన్, జూలై, ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ వరకు జీఎస్టీ రిటర్న్స్ ఫైల్ చేయలేదు. 6 నెలలపాటు జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ ఎలాంటి జీఎస్టీ రిటర్న్స్ ఫైల్ చేయలేదని, రికార్డ్స్ చెబుతున్నాయి. వెంకటరెడ్డి చెప్పేదే నిజమైతే, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారికే జగన్ సర్కార్ ఇసుక తవ్వకాల కాలపరిమితి పొడిగిస్తే, రాష్ట్రంలోని అన్ని రీచ్ లలో ఇసుక తవ్వకాలు ఆ సంస్థే జరుపుతున్నట్టయితే ప్రతి నెలా జీఎస్టీ రిటర్న్స్ ఎందుకు ఫైల్ చేయడంలేదో వెంకటరెడ్డి చెప్పాలి. రిటర్న్స్ ఫైల్ చేయలేదంటే.. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు జయ ప్రకాశ్ పవర్ వెంచర్స్ జరపడంలేదని అర్థం. నిజంగా ఆ సంస్థే తవ్వకాలు జరిపితే.. కచ్చితంగా జీఎస్టీ చెల్లింపులు చేయాలి. చేయకుంటే అదో పెద్ద నేరం. ఒక నెల రిటర్న్స్ ఫైల్ చేయలేదంటే ఏవో సమస్యలు అనుకోవచ్చు. కానీ 6 నెలలు చేయలేదంటే.. దాని అర్థం ముమ్మాటికీ జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు జరపడంలేదనే అర్థం. ఆ సంస్థ ఎప్పుడో రాష్ట్రంలో తమ దుకాణం కట్టేసి తట్టాబుట్టా సర్దుకొని వెళ్లిపోయింది అనడానికి ఇదే నిదర్శనం. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి, జగన్ రెడ్డి సర్కార్.. ఆయన మంత్రులు చెబుతున్నదంతా పచ్చి అబద్ధం అనడానికి ఇదే పెద్ద నిదర్శనం. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరుతో జగన్ ప్రభుత్వమే రాష్ట్రంలో ఇసుకతవ్వకాలు జరుపుతోం ది. జీఎస్టీ చెల్లింపులు చేయని జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ పేరుతో వేబిల్లులు ఎలా ఇస్తున్నారో కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలి. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థే నిజంగా ఇసుక తవ్వకాలు జరుపుతుంటే.. వే బిల్లులు ఇస్తుంటే జీఎస్టీ రిటర్న్స్ కచ్చితంగా ఫైల్ చేయాల్సిందే. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ కు.. గత 6 నెలలుగా రాష్ట్రంలోజరుగుతున్న ఇసుక తవ్వకాలకు ఎలాంటి సంబంధంలేదు. జగన్ రెడ్డి తన దోపిడీకోసం ఇప్పటికీ జయప్రకాశ్ పవర్ వెంచర్స్ ను వాడుకుంటూ, ఆ సంస్థ ముసుగులో తప్పుడు వేబిల్లులు ఇస్తూ, తన ఇసుకమాఫియా సాయంతో విచ్చలవిడిగా రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు.. అమ్మ కాలు సాగిస్తున్నాడు. ఒక రాష్ట్ర ప్రభుత్వమే ఈ విధంగా దొంగ వే బిల్లులతో ఇసుక వ్యాపారం చేయడం దేశంలో మరెక్కడా చూసి ఉండరు. ఇంతకంటే పెద్ద స్కామ్ మరోటి లేదు. ఈ విధంగా అడ్డగోలుగా జరిపే దోపిడీ ఏదీ సీఐడీ విభాగానికి కనిపించదు.

టీడీపీ ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇవ్వడం నేరమంటున్న సీఐడీకి.. కళ్లముందు విచ్చలవిడిగా సాగుతున్న జగన్ రెడ్డి అండ్ కోఇసుక దోపిడీ కనిపించడం లేదా? ఇసుక దోపిడీపై తమవద్ద ఉన్నఆధారాలతో సీఐడీకి ఫిర్యాదు చేస్తాం. ఏ-1గా జగన్ రెడ్డిపై.. ఏ-2గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై.. ఏ-3గా వెంకటరెడ్డిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి వారిని విచారించే ధైర్యం సీఐడీ చీఫ్ సంజయ్ కు ఉ ందా?

టీడీపీప్రభుత్వంలో ఉచితంగా ప్రజలకు ఇసుక ఇవ్వడం మాత్రం పెద్దనేరం. మేం ప్రజల ముందు ఉంచిన ఆధారాలతో జగన్ సర్కార్ ఇసుక దోపిడీపై సీఐడీకి ఫిర్యాదు చేస్తాం. మేమిచ్చిన ఆధారాల ఆధారంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి, వెంకటరెడ్డి.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలను విచారించే ధైర్యం ఉందా అని సీఐడీ చీఫ్ సంజయ్ ని ప్రశ్నిస్తున్నాను. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక కుంభకోణంలో ఏ-1 జగన్ రెడ్డి అయితే.. ఏ-2 మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఏ-3 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి. వీళ్లందరిపై కేసులు పెట్టి, వారిని విచారించే ధైర్యం సీఐడీకి ఉందా? పేదలపై భారం పడకూడదని.. ప్రజలు ఇబ్బందిపడకూడదని చంద్రబాబునాయుడు ఇసుకను ఉచితంగా అందిస్తే, అది నేరమంటున్నసీఐడీకి..కళ్లముందు విచ్చలవిడిగా సాగుతున్న జగన్ రెడ్డి అండ్ కో ఇసుకదోపిడీ కనిపించడం లేదా? ఇంతపెద్ద కుంభకోణం కళ్లముందు కనిపిస్తుంటే, కొద్దిరోజుల క్రితం వెంకటరెడ్డి మీడియా ముందుకొచ్చి నిస్సిగ్గుగా జయప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరే చెప్పాడు. 6 నెలలుగా జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ జీఎస్టీ రిటర్న్స్ ఎందుకు ఫైల్ చేయలేదో వెంకటరెడ్డి సమాధానం చెప్పాలి.

ఇసుక దోపిడీద్వారా ప్రతిసంవత్సరం తాడేపల్లి ప్యాలెస్ కు రూ.10 వేలకోట్లు చేరుతున్నా యి. ఆ లెక్కన గడచిన 6 నెలల కాలంలో దాదాపు రూ.5 వేల కోట్లు చేరాయి. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరుచెబుతూ.. జిల్లాల వారీగా చేస్తున్న ఇసుకదోపిడీ..మద్యం దోపిడీ.. ఇతర దోపిడీల ద్వారా వచ్చే సొమ్ముతో ఓట్లుకొని, వచ్చేఎన్నికల్లో గెలవాలన్నదే జగన్ రెడ్డి దుష్ట పన్నాగం.

కేంద్రప్రభుత్వ విచారణ సంస్థలైన విజిలెన్స్..సీఐడీ..ఈడీ దర్యాప్తు జరిపితేనే జగన్ రెడ్డి ఇసుక మాఫియా గుట్టుమట్లు ప్రపంచానికి తెలుస్తాయి

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ కాంట్రాక్ట్ కాలపరిమితిని నిజంగా పొడిగిస్తే.. జగన్ సర్కార్ దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఎందుకు బయటపెట్టడంలేదు? జయప్రకాశ్ పవర్ వెంచర్స్ రాష్ట్రంలోఇసుకతవ్వకాలు జరుపుతుంటే జీఎస్టీ రిటర్న్స్ ఎందుకు ఫైల్ చేయడం లేదు? జీఎస్టీ చెల్లింపులు చేయకుండా జయప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరుతో వేబిల్లులు ఎందుకు ఇస్తున్నారు..ఎలా ఇస్తున్నారు? ఈ మూడు ప్రశ్నలకు వెంకటరెడ్డి.. మంత్రి పెద్దిరెడ్డి సమాధానం చెబితే, వారు చెప్పేది వాస్తవమేనని మేం అంగీకరిస్తాం. చంద్రబాబు ప్రజలకు ఉ చితంగా ఇసుకను అందిస్తే.. అది తప్పని చెబుతూ, ఆయనపై అక్రమంగా కేసు పెట్టిన సీఐడీ వైఖరిని ప్రజలంతా నిలదీయాలి. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుకదోపిడీపై ఇప్పటికే టీడీపీ కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారంలో ఈడీ (ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్) కూడా దృష్టిపెట్టాలి. కచ్చితంగా కేంద్ర విజిలెన్స్.. సీబీఐ..ఈడీ వంటి సంస్థలు దర్యాప్తు చేస్తేనే జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లుగా సాగించిన ఇసుకదోపిడీ గుట్టుమట్లు ప్రపంచా నికి తెలుస్తాయి. ఆయా విభాగాలన్నింటికీ కూడా తమ వద్ద ఉన్న ఆధారాలు అందించి విచారణ జరపాలని లేఖలు రాస్తాం. సీఐడీ తమ ఫిర్యాదుపై స్పందించి, నేడు రాష్ట్రం లో జరుగుతున్న ఇసుక కుంభకోణంపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోతే, న్యాయస్థానాలను ఆశ్రయించైనా సరే జగన్ రెడ్డి ఇసుకదోపిడీ అంతు తేలుస్తాం." అని పట్టాభిరామ్ తేల్చి చెప్పారు .

Post yur news on
rajadhanivartalu.com

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా.యం.ఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయిర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ వి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానసందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan